# [illegible]

తెల్లవారుజాము మూడుగంటలవుతుందేమో పట్టణం అంతా ప్రశాంతంగా వున్నది. మునిసిపాలిటీవారి ఎలెక్ట్రిక్కు లైట్లు గుడ్డి వెలుతురును వీధులమీద ప్రసరింప చేస్తున్నాయి. జనసంచారము ఏమీ లేదు.

ఆ సమయంలో ఆ మెయినురోడ్డులో ఇద్దరు వ్యక్తులు మందంగా నడుస్తున్నారు. వారిలో ఒకడు ఇలా అన్నాడు:

"హాయిగా అందరూ వళ్లుమర్చిపోయి నిద్రపోతూంటే మనకీఖర్మ ఏమిటిరా, పిచ్చయ్యా?"

"ఏం చేస్తాం. ఉద్యోగానికి శరీరం అమ్ముకొన్న తర్వాత ఏ పనికైనా వేళా పాళా లేకుండా తయారుకావలసిందే" అన్నాడు పిచ్చయ్య తనతోటి జమానైన బుచ్చయ్యతో.

"ఉద్యోగ మయితేమటుకు దానికి కొంచెము మంచీ, చెడ్డా లేకపోతే ఎలా? అయినా మన ఇన్‌స్పెక్టరుగారికన్నా కొంచెం తెలియద్దూ?" అన్నాడు బుచ్చయ్య.

"ఆయనమాత్రం ఏం చేస్తాడు పాపం! మన ప్రాణానికి ఆ రెవెన్యూబోర్డు మెంబరుగారు ఈ రాత్రే పట్టణానికి క్యాంపు వేసుకున్నారు. వెంటనే తాసీల్దారుగారు ఇనస్పెక్టరుగారికి ఈ పని వప్పగించారు. ఇనస్పెక్టరుగారు దాన్ని మనకు జారీచేశారు" అన్నాడు పిచ్చయ్య.

"ఇంకా తెల్లవారకుండానే మనకి, పాలూ, రొట్టె ఎక్కడ దొరుకుతై?"

"బోర్డు మెంబరుగారికి అయిదుగంటలకల్లా రొట్టె, పాలు తీసుకోవటం అలవాటుట. ఆ టైముకి అవి తయారుగా వుండకపోతే ఆయన చిర్రుబుర్రు మంటారు."

"మనం మాటల్లోపడి వచ్చినపని ఆలస్యం చేస్తే తరువాత చివాట్లు తినాలి. అయితే ఈ రొట్టెలసాయబు ఇల్లు ఎక్కడో ఎలా తెలుస్తుంది?" అన్నాడు పిచ్చయ్య.

వాళ్లిద్దరూ అట్లా మెయినురోడ్డువైపు కొంతదూరం వెళ్ళి ఓ షాపుముందు ఆగారు. ఆ షాపు ముందు "సలాం రొట్టెల బేకరీ" అని బోర్డు కట్టివుంది. ఆ షాపు స్వంతదారు ఇల్లు ఎక్కడో కనుక్కోటం ఓ సమస్య అయింది. వాళ్ళిద్దరూ ఆకొట్టుకు కొంత దూరం అటూ ఇటూ చూసారు. ఆ షాపుకు కొంతదూరంలో ఒక షాపు ముందర ఎవరో నిద్రపోతున్నారు.

పిచ్చయ్య వెళ్ళి అతనిని గట్టిగా వీపు తట్టాడు. ఆ వ్యక్తి మంచినిద్రలో వున్నాడు

"బాబోయి. నేను దొంగను కాదు. నన్నొదిలెయ్యండి" అంటూ కలవరించాడు.

"పాపం మనల్ని పోలీసులు అనుకున్నాడేమో?" అన్నాడు పిచ్చయ్య చిన్నగా నవ్వుతూ.

"ఏమయ్యోయి. నిన్నే. లే లే" అన్నాడు బుచ్చయ్య. ఆ వ్యక్తి ఆ కేకలకు కళ్లు నులుపుకొంటూ లేచి హడావిడి పడ్డాడు.

"ఏం భయం లేదులే. మేం పోలీసులం కాదులే" అన్నాడు బుచ్చయ్య ఆ వ్యక్తిని చూచి.

---

## శ్రీరాగి

---

ఆ మాటలు విని "అమ్మయ్యా!" అనుకొన్నాడు ఆ వ్యక్తి. అతను ఎక్కడో చిన్న దొంగతనం చేసి ఆ షాపు ముందర నిద్రపోతున్నాడన్న సంగతి పిచ్చయ్య, బుచ్చయ్యల కెలా తెలుస్తుంది?

"ఏమిటయ్యా అర్ధరాత్రివేళ నిద్రపోతూ వుంటే లేపుతారు?" అన్నాడు ధైర్యం తెచ్చుకొని వీళ్ళు పోలీసులు కాదు అని తెలుసుకొన్న తర్వాత.

"ఇదిగో చూశావా ఆరొట్టెలషాపు. దాని స్వంతదారు ఇల్లు ఎక్కడో కొంచెం తెలుస్తే చెబుతావా?" అన్నాడు పిచ్చయ్య.

"అర్ధరాత్రి పూట రొట్టె కావలసి వచ్చిందా మీకు?" అన్నాడా వ్యక్తి.

"ఆ గొడవ నీకెందుకులే! ఆ రొట్టెల సాయిబు ఇల్లు ఎక్కడ? తెలిస్తే చెప్పు." అన్నాడు బుచ్చయ్య.

"రొట్టెల సాయిబు ఇల్లు తెలీని వాళ్ళు ఎవరుంటారు ఈ వూళ్ళో. పాలిపేటలో బికారి వీధిలో చివరగా ఉంటుంది వెళ్ళండి" అన్నాడు ఆ వ్యక్తి.

"పాపం, నిద్రపో. నీ నిద్ర చెడగొట్టాము" అంటూ పిచ్చయ్య, బుచ్చయ్యలు ఆ రొట్టెల సాయిబు ఇంటి అన్వేషణార్థం బయలుదేరారు. ఆ వ్యక్తి మళ్ళీ నిద్ర చాడు.

అక్కడికి పాలిపేట ఓ మైలు నానా అవస్థపడి బికారివీధి చేరు ఆ వీధిలో చివర ఇంటికి వెళ్ళి అదో పూరిగుడిసె. లోపలనుంచి మాటలు వినపడుతున్నాయి.

"ఏరోజు మిగిలిన డబ్బులు ఆరో త్రాగేసి తందనాలు తొక్కుతుం రము ఎట్లా గడుస్తుంది?" అంటున్న కంఠం.

"నా సంపాదన తింటాను. త్రా నీకేం?" అంటున్నది రెండో మగక

పిచ్చయ్య గుడిసెతలుపు మెల్లగా గుడిసెలో మాటలు తక్కున ఆగి కొంచెంసేపు నిశ్శబ్దం. పిచ్చయ్య ఇంకొంచెం గట్టిగా తలుపుతట్టాడు.

లోపలనుంచి మాటలు అతి మెల్ల పించినై.

"పోలీసోళ్ళు కాదుగదా" కంఠం.

"ఏమో!" అన్నది ఇంకో కంఠం.

"లోపల ఎవరు? రొట్టె బున్నాడా?" అన్నాడు పిచ్చయ్య.

తలుపు కొద్దిగా తెరచి చూ దులో ఒకడు. "ఎవరు? ఏం కా అన్నాడు.

"సలామున్నాడా? రొట్టె కావాలి" అన్నాడు పిచ్చయ్య.

పోలీసులు కాదు అని తె తర్వాత గుడిసెలో ఉన్న వాళ్ళకి లేచి వచ్చినై.

సలాము లోపలనుంచి తూ టికి వచ్చాడు. నోరు కంపు కొ ఆవాసనను భరించలేక దూరంగా పిచ్చయ్య బుచ్చయ్యలు.

"ఇంతరాత్రప్పుడు రొట్టేమిటి సలామూ.

"కలెకరుగారికి అర్జంటుగా వచ్చింది" అన్నాడు పిచ్చయ్య.

"కలెక్టరుగారిమాట వినగానే సాయిబు చల్లబడి తన తమ్ము షాపుతాళం చేతులుఇచ్చి వాళ్ల రొట్టె ఇయ్యమని హుకుము

బాదరు పిచ్చయ్య బుచ్చ

పు తెరిచి మంచి తాజాసరుకు పే రెండు రొట్టెయిచ్చారు. ఆ రొట్టె తీసుకు బయలుదేరారు.

"ఒక గండం గడిచింది. ఇంక ఆవుపాల తి చూడాలి" అన్నాడు పిచ్చయ్య.

"నువ్వు బంగళా దగ్గరకుపోయి అక్కడ కేసిన రెవెన్యూబోర్డు మెంబరుగారి వంట ! ఆ రొట్టె ఇచ్చెయ్యి. నేను ఆ పుల్లమ్మ కిపోయి ఆవుపాలు తీసుకువస్తాను" అన్నాడు బుచ్చయ్య.

"మరి వెన్న సంగతో" అన్నాడు పిచ్చయ్య.

"బుచ్చయ్య ఇంటికివెళ్లి కొట్టు తెరిపించి వెన్నపట్టుకెళ్లు" అన్నాడు బుచ్చయ్య.

"నే వెళ్తున్నాగాని పాలు తీసుకొని త్వరగా రావాలి" అన్నాడు పిచ్చయ్య.

వాళ పిచ్చయ్య బంగళాకు, బుచ్చయ్య పాలకోసమూ బయలుదేరారు.

చ్చయ్య గొల్లపాలెంలోని పుల్లమ్మ కేక పెట్టాడు.

"వరది? ఇంకా తెల్లారకుండా నే తయారు" అన్నది పుల్లమ్మ విసుక్కుంటూ టకుంచి.

"నే! బుచ్చయ్యను. ఒక్కసారిబయటికి" అన్నాడు బుచ్చయ్య.

"వ్వా బుచ్చయ్యా! ఏమిటిది ఎప్పుడూ ఇంత ప్రొద్దుండగా నేవచ్చావు" అన్నది తలుపుతీసుకొని బయటకువచ్చి.

"నే పుల్లమ్మా. పెద్దదొరగారు ఈవూరు కొచ్చారు. వారు అయిదుగంటలకే రాసుతారట. అందుకోసం తాసీల్దారు పాలు తెమ్మని పురమాయించారు." డు బుచ్చయ్య.

"త్రం కావాలేమిటి పాలుకి?" అన్నది

"వ్వా లేకపోతే ఎట్లా?" అన్నాడు య్య.

"వుండు దూడను విడుస్తున్నాను" పుల్లమ్మ ఆపనిలో నిమగ్నురాలైంది. సేపటికి చెంబుతీసుకొని పాలు కి సిద్ధమై ఆవు పొదుగు దగ్గర పుల్లమ్మ. కాని ఆవుకు అంత నే పాలు తియ్యటం ఇష్టంలేదేమో తిన్నగా పాలు పితకనియ్యలేదు. ఇదిమాసి పుల్లమ్మ కోరికమీద కాళ్ళు రెండూ పట్టుకున్నాడు. ని చూచి ఆవు ఇంకా కొంచెం చ్చయ్యను రెండుకాళ్ళా ఎత్తి బుచ్చయ్య కొంచెంలో తప్పు గానీ, లేకపోతే మంచిదెబ్బ తగి బలు కన్ను దగ్గర గీసుకొని పోయి కొద్దిగా నెత్తురువచ్చింది. తనకా చిగించిన జమాను ఉద్యోగాన్ని రిట్టుకోవంధా వుండలేక

నానా యాతనపడి ఆవుపాలు తీసుకొని బుచ్చయ్య ఉసూరుమంటూ బంగళాచేరుకొన్నాడు.

ఇనస్పెక్టరుగారు, తాసీల్దారుగారు అప్పుడే అక్కడ ప్రత్యక్షమైనారు. అప్పుడే చీకటితెరలు కొద్దికొద్దిగా తొలిగిపోతున్నాయి. ఇంకా పాలు రాలేదేమని చిర్రుబుర్రుమంటున్నారు తాసీల్దారుగారు.

ఇనస్పెక్టరు బుచ్చయ్యను ఓ ప్రక్కగా పిలిచి "ఏమిటి ఇంత సేపు చేశావు?" అన్నాడు.

"ఏంచెయ్యమంటారు బాబూ. ఆవుపాలు ఇయ్యక నానా తిప్పలు పెట్టింది. నన్ను తన్నుకూడా తన్నింది" అంటూ కంటిమీద దెబ్బ చూపించాడు.

"ఇంకా నయ్యం కన్ను పోలేదు" అంటూ ఇనస్పెక్టరు కొంచెం సానుభూతి చూపించాడు.

షుమారు ఆరుగంటలు కావస్తున్నది. మెంబరుగారి అల్పాహారానికి కావలసిన పదార్థాలన్నీ మెంబరుగారి స్వంతబట్లరుకి అందచేయబడినై.

రొట్టె, పాలూ, వెన్నా, ఇంకా అనేక రకములైన బిస్కట్లు దొరగారి అల్పాహారం కోసం తయారై వారికోసం ఎదురు చూస్తున్నై.

ఏడుగంటలు కావచ్చింది. దొరగారు లేచే సూచనలు ఏమీ లేవు. ఇన్స్పెక్టరు తాసీల్దారు బంగళావరండాలో దొరగారి కోసం ఎదురు చూస్తున్నారు.

ఇంతలో దొరగారిబంట్రోతు తాసీల్దారుగారికి కబురుతెచ్చాడు.

"దొరగారికి సుస్తీగావుంది. ఇప్పుడేమి ఫలహారం తీసుకోరుట. ఇంకో అరగంట వుండి కాఫీ తెప్పించమన్నారు," అన్నాడు.

తాసీల్దారు దొరగారి దర్శనం చేసుకొని ఇనస్పెక్టరుకు మంచి కాఫీ తెప్పించమని ఆర్డరుచేసి గృహోన్ముఖులైనారు. పిచ్చయ్య దొరగారి ఫ్లాస్కుకోసం బట్లరును అడగటానికి వెనుకవైపునవున్న వంటగదిలోనికి వెళ్ళాడు.

అక్కడ దొరగారి బట్లరు తీరికగా కూర్చొని రొట్టె, వెన్న, పాలూ ముందర పెట్టుకొని, తీరికగా అల్పాహారం చేస్తున్నాడు. ఫ్లాస్కుకోసం వచ్చిన పిచ్చయ్యనుచూసి మందహాసం చేశాడు.

తాము ఇంత యాతనపడి తెచ్చిన రొట్టె, పాలు దొరగారి బట్లరు ఫలహారం చేస్తుండటం చూసి పిచ్చయ్యకి బట్లరుని మ్రింగేటంత కోపం వచ్చింది. అతని నెత్తిమీద ఒక్కటి మొట్టాలనిపించింది. కాని అట్లా చేస్తే ఇంకా ఏమన్నా వుందా? దొరగారి బట్లరుని మొట్టితే తన ఉద్యోగం క్షణంలో వూడదూ."

పిచ్చయ్యను చూసి బట్లరు "తెచ్చేవాడివి కొద్దివెన్న తెచ్చావేం? ఇంకా కొంచెం తెస్తే నీ సొమ్మేంపోయింది?" అన్నాడు నవ్వుతూ.


## మూత్రంలో చక్కెర పోతున్నదా?

మూత్రంలో చక్కెరపోవడం చాలా ప్రమాదకరం. అతి క్లిష్టమైన వ్యాధి శరీరంలో పాతుకొనిపోయి, బలపడి క్రమేపి రోగిని మృత్యువాత పెడుతుంది. ఈ వ్యాధి తగిలిన రోగుల సంఖ్య రోజుకు రోజు వృద్ధియగుచున్నది. ఈ రోగ లక్షణాలు ఏవంటే. అమిత దాహం, ఆకలి, తరచుగా మూత్రవిసర్జనం, మూత్రంలో చక్కెర, దురద మొదలైనవి. ఈ జబ్బు కనపడిన తరువాత వెంటనే దానికి చికిత్సచేయక పోయేటట్లయితే, రాచపుండు, వ్రణములు, కంటిపొర, అతిసారం, శరీరమంతా నొప్పులు, క్షయవాతం, రక్తపోటు, క్షయ, బరువు తగ్గుదల, అతి ప్రమాదకరమైన తదితర వ్యాధులు బయలుదేరుతవి. "వీనస్ చారమ్" బిళ్ళలు పూర్వకాలం నాటి యూనాని వైద్యశాస్త్రం ప్రకారం తయారు చేయబడ్డవి. ఇందులో అరుదైన వనమూలికలు, పాదములు చేర్చబడినవి. ఇవి వెంటనే గుణమిచ్చి పై లక్షణాలను పారద్రోలుతవి. "వీనస్ చారమ్" బిళ్ళలుకొని వాడి వేలాది మంది మృత్యుముఖం నుంచి తప్పించుకొన్నారు. మూత్రంలో చక్కెర, తరచుగా మూత్ర విసర్జనం. ఈ చికిత్స మొదలుపెట్టిన 2 వ లేదా 3 వ రోజునుంచే తగ్గుముఖం పడతవి. కొన్ని రోజులకే మీకు స్వస్థత కలుగుతుంది. "వీనస్ చారమ్" ఎక్కువ ఖరీదుకాదు. నిరపాయమైనది. సేవించడం సులభం. ప్రత్యేకపత్య నిర్బంధములులేవు. అడిగిన వారికి పూర్తివివరాలు ఇంగ్లీషులో పంపబడతవి. 50 బిళ్ళల డబ్బీ ఖరీదు రు. 6-12-0 ప్యాకింగు పోస్టేజి ఉచితం. వివరములకు:

వీనస్ రీసర్చి లేబరేటరి, (A. P. W.)
పో. బా. నం. 587. కలకత్తా.



## అధైర్యపడవద్దు,

శాస్త్రీయమైన, నిజమైన SEX—ADVICE పొందవచ్చును. మీకు ఉండుకొన్న లక్షణములు వ్రాయుచూ, యింకా వివరాలకు కవరు పంపేది.


డాక్టర్ రత్నం సన్స్, (Estd 1904)
మలకపేట బిల్డింగ్సు, హైదరాబాద్ - 2.
(దక్కన్)

బిల్ట్ - ఇన్
రేంజిఫైండరుతో
అచ్చమైన ఆగ్‌ఫా లెన్స్‌తో ఆగ్‌ఫా
రకము కెమెరా ధర
రు. 189 మాత్రమే :

దూరం ఎంతుందో అని ఊహిస్తూ మీరు ఇక కాలం వృధా పుచ్చ అవసరం లేదు : ప్రఖ్యాతి పొందిన అగ్‌ఫా ఐసొలెట్ III కెమెరా - కెమెరాకు మీరు ఫోటో తీసే దృశ్యానికి ఎంత దూరం వుందో తెలుపుతుంది. అది ఒక్క క్షణంలో : మేలొందిన ఈ అగ్‌ఫా కెమెరా కొని జయప్రదంగా ఫోటోగ్రాఫులు తీయండి.

* ఐసొలెట్ III

ఐసొలెట్ III - అగ్‌ఫా అపోటార్ 4.5 లెన్సుతో, బిల్ట్-ఇన్ రేంజిఫైండరు,
ప్రంటొ 4 - స్పీడ్ ఫ్లాష్ సింక్రొనైజ్డ్ షట్టర్
సెల్ఫ్-టైమర్, డబుల్ ఎక్స్‌పోజర్
ప్రివెన్షన్ ఏర్పాటు, వగైరాలు కలవు.
బొమ్మ సైజు 2¼ × 3¼ అం.



* లెవర్‌కుసెన్ వారి
అగ్‌ఫా ఎ. జి.
ట్రేడ్ మార్కు

ఇండియా లో సోల డిస్ట్రిబ్యూటర్లు :
ఆగ్‌ఫా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి • న్యూ ఢిల్లీ • కలకత్తా • మద్రాసు


# దొరగారి అల్పాహారం

"నీబాబుసొమ్ము ఇక్కడకూడ పెట్టావ" అనుకొన్నాడు పిచ్చయ్య మనసులోనే. మాత్రం నవ్వి వూరుకొన్నాడు.

తర్వాత దొరగారి ఫ్లాస్కు తీసు కాఫీ తీసుకురావటానికి బయలుదేరా పిచ్చయ్య. పిచ్చయ్య కాఫీ తీసుకొచ్చి గారి వంటవాడికి అందించాడు. పిచ్చ బంగళా డ్యూటీ వదిలి ఇంటికి పోయే టికి మధ్యాహ్నం ఒంటిగంటయింది. ఇ వెళ్ళగానే భార్య అంది:

"అమ్మాయికి రాత్రినుంచి ఒకటే నిన్న రాత్రినుంచి నువ్వు ఐపు లేకుండా మందూ, మాకూ ఎట్లాగనుకొన్నావు?"

"ఏం చెయ్యమంటావు? రాత్రి బంగాళాదగ్గర డ్యూటీ సరిపోయింది దొరగారి భోజనం ఇప్పుడే అ ఇప్పుడే నాకు ఆటవిడుపు దొ అన్నాడు పిచ్చయ్య.

"బాగానే వుంది ఉద్యోగం. మెతుకులు కొరికి ఆ ఆచార్యులగా ఏ మందో పట్టుకురా" అన్నది భార్య.

"సరేలే" అంటూ పిచ్చయ్య భో కూర్చున్నాడు. రాత్రినుంచి జ్వరం తు న్న కూతురికి మందూ మాకూ కొచ్చుకోలేని తన అసమర్థతకు తనను చుకొన్నాడు.

బుచ్చయ్య బంగళానుంచి ఇంటికి గంటకి వెళ్లాడు. కడుపులో ప్రేగులు న్నాయి. ఏదో ఇంత కూడు తిని ఒరుగుదామనుకొన్నాడు కొంచెం కాని ఇంటికి పోయేసరికి అన్నం లక్షణాలు ఏమీ కనిపించలేదు.

"ఏమిటే ఇంకా అన్నం వండినట్లు అన్నాడు భార్యను.

"ఏం పెట్టి వండమంటావు. రాత్రి బంగాళాకు పొయ్యేటప్పుడు బియ్య గింజలు లేవని చెప్పానుగా. ఇంత పోయిస్తే ఎలాగనుకొన్నావు" అన్న భార్య.

బుచ్చయ్యకు ఏడుపొచ్చింది. కొలువు గొడవలో ఇంటి సంగతి యాడు. జేబులో డబ్బులు గూడా తన ఉద్యోగాన్ని తిట్టుకొంటూ అప్పుకోసం సుబ్బయ్య కొట్టుకు దేరాడు మిట్టమధ్యాహ్నం రెండు వేళ.